**కథ**

**రామారావుగారింట్లో హడావిడి.**

**ఆ హడావిడిని డామినేట్ చేస్తూ అందరిలోనూ టెన్షన్. టెన్షన్ ఎందుకూ అంటే ఆరోజు వారింట్లో పెళ్లిచూపులు జరగబోతున్నాయి. ఎవరికీ అంటే రామారావు, సరోజగార్ల ముద్దుల కూతురు ప్రతిమకి.**

ఇది మరీ బావుంది! టెన్షన్ లేకపోతే అడగాలి గానీ!

తెలీనిదేముంది! ఎందుకో తెలియదు. తాము ఎంత గొప్ప పొజిషన్‌లో వున్నా తమ కూతుర్ని ఓకే చేసుకోడానికి వచ్చినవారు ఉన్నతంగానే కనిపిస్తుంటారు అమ్మాయి తల్లిదండ్రులకి. బాగా ఆస్తులు వుండి, అబ్బాయి నిలకడగా జీతం తెచ్చుకునే వాడయితే మరీనూ!

పెళ్లికొడుకుల్నీ, పెళ్లికూతుళ్లనీ ఇండియాలో చూసుకోడమే సబబండీ!''

పెళ్లికొడుకు తండ్రి మాటలకి, అదేం అన్నట్టుగా చూసారు రామారావుగారు.

''అక్కడి కల్చర్ వేరు, ఇక్కడి కల్చర్ వేరు. ఇక్కడమ్మాయిలు ఇంకా పద్ధతిగానే వున్నారు. కాబట్టి మనకి ఏ వంకలూ లేని అమ్మాయి దొరుకుతుంది. అహ్హహ్హ...'' అంటూ ఆ సోకాల్డ్ పెద్ద

# పెళ్లి సంబంధం

నిజానికి రామారావుగారు ఏమాత్రం టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. ప్రతిమ బంగారు బొమ్మ. చదువుల తల్లి. నెమ్మదస్తురాలు. ఇంజనీరింగ్ ఫైనల్ చేస్తోంది. ఏ అబ్బాయైనా, ఇలాంటమ్మాయి భార్య అయితే బాగుండుననుకుంటాడు.

ప్రతిమ వదిన వచ్చి, సాయంత్రం అమెరికా సంబంధం వాళ్లొస్తున్నారు తయారవాలి అని చెప్పగానే ఎబ్బెట్టుగా అనిపించింది. తయారవడమేమిటి? ఇదేమైనా స్టేజ్ ప్లే అనుకుంటున్నారా?

అనుకుంటున్నారా లేదా అన్నది పక్కన పెడితే, ఆడపిల్ల అయిన ప్రతిమకి తయారవడం తప్పలేదు. ఫలానా చీర కట్టుకో, ఫలానా హెయిర్ స్టయిల్ చేసుకో అంటూ అమ్మా వదినా చెప్పి వాళ్ల పనుల్లో వాళ్లు పడిపోయారు. ప్రతిమకి ఏదో బెంగగా అనిపించింది.

చేపపిల్ల తనంతట తాను ఈదడం నేర్చుకున్నట్టు, పెళ్లి అనేది ఎలాగూ జీవితంలో ఎప్పుడో అప్పుడు అవుతుంది కాబట్టి పెళ్లిచూపులు అనగానే సిద్ధం అయిపోతుంది కూతురు అనుకున్నారు వాళ్లు కూడా, ఎంతోమందిలాగా.

ఆ అమెరికా మనుషులు ఏమాత్రం నచ్చలేదు ప్రతిమకి. ఇండియాలో కూడా అమెరికా డాబులు పోయారు. ''ఫారెన్ కంట్రీస్‌లో సెటిలయినా పర్వాలేదు కానీ పెళ్లిళ్ల టైమ్‌లో మాత్రం

మనిషి నవ్వుతూంటే ఒంటికి కారం రాసుకున్నట్టయింది ప్రతిమకి.

'వెధవ! ఏదో పెళ్లిచూపులని చెప్పి ఇలా పట్టుచీర కట్టుకుందని వాడికి తెలీదు. తను కూడా జీన్స్ ప్యాంట్లు వేసుకుంటుందనీ, అబ్బాయిలతో ఫ్రెండ్లీగా మాట్లాడుతుందనీ తెలిస్తే తనకీ క్యారెక్టర్ లేదనుకుంటాడేమో'

అబ్బాయి ఎంత అందగాడైనా ఆ ఇంట్లో తను సుఖపడడం కల్ల అనే విషయం వాళ్లు అక్కడ నుంచి వెళ్లకముందే తెలిసిపోయింది ప్రతిమకి.

అవుననకుండా ఏమంటారులే అన్న ధీమాతో వున్నా, ఒకవేళ వాళ్లు నో చెబితే అన్న టెన్షన్‌తో తల్లిదండ్రులు జబ్బుపడిన వాళ్లలా అయిపోవడం గమనిస్తూనే వుంది.

రెండు రోజుల తర్వాత ఇంకో ఇండస్ట్రియలిస్ట్ కూతుర్ని చేసుకుంటున్నారని తెలియగానే ఇంట్లో వాళ్లందరూ కృంగిపోయారు. ఆ సంబంధం ఎందుకు కుదరలేదూ అంటే, అంతే కొన్నిటికి జవాబులు దొరకవు.

ఆ పెళ్లి కొడుకుకి తను నచ్చలేదు అన్న విషయం, ప్రతిమ మనసుని కొంచెం కృంగదీసింది. ఎంత ఇండివిడ్యుయాలిటీ వున్నవారయినా మెచ్యూరిటీ వున్నవారికయినా వారిలోని ఈగో ఎప్పుడూ బతికే వుంటుంది. కానీ ఆమె మనసు కొద్ది గంటల్లోనే నార్మల్ 'అయిపోయింది. ఏ సిట్యుయేషన్నయినా ఎనలైజ్ చేసుకుని ఎడ్జస్ట్ అయిపోయే కెపాసిటీ వున్న పిల్ల మరి!

ఇంట్లో వాళ్లు మాత్రం జీవితంలో పెద్ద దెబ్బ తగిలినట్టు డీలా పడిపోయారు.

★ ★ ★

ప్రతిమకి బోర్‌గా వుంది. ఆరోజు కొంచెం వేరేగా గడపాలనుకుంది. ఏం చేద్దామా అని ఆలోచించగా, తన ఫ్రెండ్ రజని గుర్తుకొచ్చింది.

బస్ స్టాప్‌లో ఆల్‌మోస్ట్ రోజూ కలుసుకుంటారు. మా ఇంటికిరా, మా ఇంటికిరా అని ఇద్దరూ అనుకుంటారుగానీ ఎప్పుడూ ఇళ్లకెళ్లలేదు. అందుకే రజనికి సర్‌ప్రయిజ్ ఇద్దామనుకుంది.

ప్రతిమని చూడగానే రజని సంతోషానికి పట్టపగ్గాల్లేకుండా అయింది. వాళ్లమ్మ లీలగారిని పిలిచి ఇంట్రడ్యూస్ చేసింది. చాలా హుందాగా వుందావిడ. మాట్లాడుతుంటే హాయిగా అనిపించింది.

''వుండండి, టీ పెడతాను'' అంటూ లేచిందావిడ.

సైడ్ టేబిల్ మీద వున్న ఫొటో చూసింది ప్రతిమ. తల తిప్పేసుకున్నా మళ్లీ ఓసారి చూడకుండా వుండలేకపోయింది.

''మా అన్నయ్య చాలా హేండ్‌సమ్‌గా వున్నాడు కదూ!'' మురిసిపోతూ అంది రజని.

''హీ ఈజ్ గ్రేట్! ఆహా, అందంగా వుంటాడని కాదు. మా ఫాదర్ నాలుగేళ్ల క్రితం సడన్‌గా పోయారు. ఇంకా చదువు పూర్తి కాని మా అన్నయ్య ఓవర్ నైట్ పెద్దవాడైపోయాడు. ఎవరూ మోరల్ సపోర్ట్ ఇవ్వలేదు. జీవచ్ఛవంలా అయిపోయిన మా అమ్మకి ఎంత సపోర్ట్ ఇచ్చాడంటే, ఈరోజు ఎవరి సహాయమూ లేకుండా మా బతుకుల్ని మేము బతకగలుగుతున్నాం''

''సారీ నీకు అన్నీ మళ్లీ గుర్తుచేశాను''

''మేము మర్చిపోతేగా! మా ఫాదర్‌ని మా అన్నయ్యలో చూసుకుంటాను''

''సారీ, ఏదయినా టిఫిను కూడా చేసుంటే బాగుండేది'' టీ కప్పులు ట్రేలో పెట్టుకొచ్చిన లీలగారు ప్రతిమ పక్కనే కూర్చున్నారు.

''ప్రతిమా, ఎగ్జామ్స్ దగ్గరకొస్తున్నాయి. బాగా చదువుతున్నావా? మీ జనరేషన్ వాళ్లు మెంటల్లీ స్ట్రాంగ్‌గా వుండాలి. ఎందుకంటే మా జనరేషన్ వాళ్లు భర్తల మీద ఆధారపడి వాళ్ల కోసమే బతికాం, మాకంటూ ఏమీ మిగుల్చుకోకుండా'' ఆవిడ చాలా కాజువల్‌గా జీవితాన్ని అర్థం చేసుకున్న వ్యక్తిగా తన అభిప్రాయాన్ని చెప్పడం ఏదో జీవిత పాఠాన్ని నేర్చుకుంటున్నట్టుగా అనిపించింది ప్రతిమకి.

''అమ్మా! నీ వాలకం చూస్తే నాకు పెళ్లి చేసేట్టే లేవు''

''ఏయ్ నీకు కాదు, ముందు ఆనంద్ పెళ్లి''

''మరిప్పుడే భర్తలు వద్దూ అదీ ఇదీ అని చెప్పావు.''

''అదే మీరు చేసే తప్పు. పెళ్లి అనేది జీవితంలో ఓ భాగం మాత్రమే అని నా మాటలకి అర్థం. ఓ పేరెంట్స్‌గా, నా పిల్లలని నా అంత ప్రేమగా చూసుకునే పార్టనర్ వస్తే బాగుండునన్న కోరిక నాకూ వుంటుంది''

''హాయ్'' బయట గుమ్మంలోంచి లోపలికి నడిచి వస్తున్న అతను... అతను రజని అన్నయ్య ఆనంద్. అక్కడున్న ఫొటోలో కంటే అందంగా, హుందాగా లోపలికి నడుచుకుంటూ వచ్చాడు.

''అమ్మా! ఢిల్లీ కాంట్రాక్టు నాకే వచ్చింది'' అతను చాలా హుషారుగా వున్నట్టున్నాడు.

''ఓ... రియల్లీ'' తల్లీకూతుళ్లు అతన్ని చుట్టేసారు.

ఎంత ముచ్చటైన ఫామిలీ! అనుకోకుండా వుండలేకపోయింది ప్రతిమ.

''ఆనంద్! మా ఫ్రెండ్ ప్రతిమ''

అప్పుడు ఆ రూమ్‌లో ఇంకో మనిషి కూడా వుందని గ్రహించాడు ఆనంద్.

''హలో'' అని విష్ చేశాడు.

''నే వస్తానాంటీ'' లేచింది ప్రతిమ.


''అరె! వుండండి. టుడే వి ఆర్ గోయింగ్ టు సెలబ్రేట్. మీరు కూడా జాయిన్ అవండి''

''దేనికి సెలబ్రేషన్?'' అలా అడుగుతున్న తల్లి చేతుల్లో ఏవో పేపర్స్ పెట్టాడు. ఆశ్చర్యంగా చూస్తున్న ఆవిడతో, ''కారు తీసుకున్నానమ్మా నీ పేరు మీద''

''అన్నయ్యా అలా అయితే నువ్వు కొనబోయే ఫ్లాట్ నా పేరు మీద తీసుకుంటావా?''

''ఆహా ఆశ! నా కాబోయే పెళ్లాం ఎవరో తెలిస్తే, ఆవిడ పేరు మీద తీసుకుంటాను'' కొంటెగా అతను అంటుంటే తల్లీకూతుళ్లు టీజ్ చేయడం మొదలుపెట్టారు.

వాళ్ల ఆనందాన్ని ఒక అవుట్ సైడర్‌గా అడ్డుకోడం ఇష్టం లేక, సెలవు తీసుకుని బయలుదేరింది ప్రతిమ అక్కడి నుంచి.



★ ★ ★

''సాకేత్ ఇండస్ట్రీస్ వాళ్లు వీలు చూసుకుని వస్తామన్నారు. వంశీ నువ్వెళ్లి వాళ్లకి మన ప్రతిమ ఫొటో ఇచ్చి రావాలి'' తండ్రి అన్నయ్యకి చెబుతున్న మాటలు వినిపించాయి.

అమ్మకానికి తనని బజార్లో పెట్టిన ఫీలింగ్ కలిగింది ప్రతిమకి.

రెండు రోజుల తర్వాత ఇంట్లో అందరూ డల్‌గా వుండడం గమనించింది. దానికి కారణం తెలుసుకుని అయోమయంలో పడింది. ఆ పెళ్లి ప్రాముఖ్యం? పుట్టడం పెళ్లికోసం. ఎదగడం పెళ్లికోసం. పెళ్లి చేసుకుంటేనే జీవితంలో స్థిరపడినట్టు లెక్క. ఆ తర్వాత ఆ పెళ్లిని పదిలంగా కాపాడుకోడంతోనే జీవితం కాస్తా అయిపోతుంది.

తన ఆలోచనలకి తనకే నవ్వు వచ్చింది.

అయినా ఆడపిల్లనిచ్చుకునే వాళ్లు ఎందుకలా గజగజా వణికిపోతారు? ఏది ఏమయినా తనకసలు పెళ్లి కుదురుతుందో లేదోనన్న భయం పట్టుకున్నట్టుంది. ఎలాగూ సంబంధాలు చూడ్డం ఎక్కువ చేస్తారు. ఓ పని చేస్తే పోలే! అనుకోడం తడవు రజనీ వాళ్ల ఎడ్రసుని వాళ్లమ్మ చేతిలో పెట్టింది ప్రతిమ!

★ ★ ★

''అసలేమనుకుంటోంది అది. అబ్బాయిల్ని వెదకలేననుకుందా, ఆ ఇంటికి పంపింది'' తండ్రి గొంతు గట్టిగా వినిపించడంతో, ఓహో రజనీ వాళ్లింటికి వెళ్లొచ్చారన్నమాట. కానీ ఆయన వాళ్లు ఎవరో గ్రీన్ కార్డ్ వున్న అమ్మాయిని ఒకే చేసుకున్నారట.

'సో వాట్?' అలా ప్రతిమ అనుకోగలిగింది కానీ మిగతా వారు సరిపెట్టుకోలేకపోతున్నారు.

పెళ్లి! ఎవరు కనిపెట్టారో! ఈ పెళ్లి తతంగం ప్రతిరోజూ ఎన్ని వేల కుటుంబాల్లో నిరుత్సాహాన్ని నింపుతోందో! దీనికెందుకింత

**విజయలక్ష్మి మురళీధర్**

గొంతులో అంత విసుగెందుకు అన్నది అర్థం కాలేదు.

''పోన్లెండి. ఇది కూడా ఓ సంబంధం అని వూరుకుందాం. ఇప్పుడు గొడవెందుకు?''

'గొడవా?' ఎందుకో తల్లిదండ్రులు ఆ విషయం గురించి అలా మాట్లాడుకోడం నచ్చలేదు ప్రతిమకి.

ఏమిటి గొడవా అన్నట్టుగా వెళ్లి గుమ్మం దగ్గర నిల్చుంది.

''మేమేమో పెద్ద సంబంధాలు వెతుకుతోంటే, ఇలాంటి పనికిరాని సంబంధం గురించి ఎందుకు చెప్పావు?'' తండ్రి అలా అడుగుతోంటే మనసు కలుక్కుమంది.

''పెద్ద! పెద్ద అంటే ఏమిటి? బంగళాలూ, కార్లూ, పెద్ద ఉద్యోగాలూ అంతేగా!'' తనకి కారణం తెలియకుండానే ఉక్రోషంతో అర్గ్యూ చేయడం మొదలుపెట్టింది ప్రతిమ.

''ఆడపిల్లలిచ్చుకునేటప్పుడు తమకంటే బెటర్ పొజిషన్‌లో వున్న కుటుంబంలో ఇవ్వాలనుకుంటారు'' ఆమాత్రం తెలీదా అన్నట్టున్నారాయన.

''తమ స్టేటస్‌ని ఇంకాస్త పెంచుకోడానికి పిల్లలను ఉపయోగించుకోవడం అని కూడా అంటారు'' ఆయన మొహంలోకి సూటిగా చూస్తూ అంది ప్రతిమ.

అన్న వంశీ అతని భార్య, ఏమిటి వీళ్లిలా మాట్లాడుకుంటున్నారూ అనుకుంటూ వచ్చారక్కడికి.

''నోర్ముయ్!'' భర్తని మాట పడనివ్వని తల్లి కల్పించుకుంది.

''ఎందుకు ముయ్యాలి? వాళ్లు మనుషులు కారా? ఏం తప్పు చేసారని చులకనగా మాట్లాడుతున్నారు?'' ఆశ్చర్యంతో కూడిన బాధతో అడిగింది ప్రతిమ.

''పెద్దవాళ్లకి ఎదురు చెబుతున్నావా?''

''సంతలో కూర్చోబెట్టినట్టు ఎవడికి పడితే వాడికి కూతుర్ని చూపించి బేరాలాడ్డం కంటే ఎక్కువ తప్పేమీ కాదు''

కూతురు అలా ఎందుకు రియాక్టు అవుతోందో అర్థంకాని రామారావుగారు సైలెంట్ అయిపోయారు.

''ఏమయిందే నీకు? నువ్వు సుఖంగా వుండాలనే మేమంతా కోరుకునేది'' ఏడుపు గొంతుతో తల్లి అనగానే-

''సుఖం ఆస్తుల్లో వుందా అమ్మా? ఎగ్జిక్యూటివ్ పోస్టులలో వుండేవారు మాత్రమే సుఖాల్లో తేలుతుంటారా, నాకర్థం కాదు''

వంశీకి ఏం చేయాలో తోచలేదు. చెల్లెలి భుజం మీద చేయివేస్తూ పక్కనే వున్న సోఫాలో కూర్చోబెట్టాడు.

''చూడు ప్రతిమా! వాళ్లు తల్లీ పిల్లలు మాత్రమే వుంటారు. వాళ్ల ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ తెలియదు. చుట్టపక్కాలు వుండి, పెద్ద కుటుంబం అయితే కష్టమొచ్చినా నష్టమొచ్చినా...''

''చాలా ఫన్నీగా మాట్లాడుతున్నావన్నయ్యా! ఏం? నేనేమయినా అనాథనా? నాకు మీరందరూ లేరా? నాకేమయినా కష్టమొస్తే ఇంతవరకూ పరిచయం కూడా లేని వేరే కుటుంబం వాళ్లు ఆదుకోవాలని ఎందుకనుకుంటున్నారు? నాకు పెళ్లయితే నాతో తెగతెంపులు చేసేసుకుంటారా?''

''నువ్వు అర్థం చేసుకోడానికి ప్రయత్నించు'' నసుగుతూ అన్నాడు వంశీ.

''ఏమిటి అర్థం చేసుకోడం! పెద్ద కుటుంబం, పెద్ద కుటుంబం అంటున్నారు. ఏదీ పెళ్లిళ్లకీ, చావులకీ, అదీ ఇతరులేమైనా అనుకుంటారేమో వెళ్లకపోతే అనుకుంటూ కదలివచ్చే వారి గురించా నువ్వు చెప్పేది. నువ్వు చెప్పే సోకాల్డ్ బంధువులెవరూ వారంత వారుగా ఇంటికి వచ్చి ఆప్యాయంగా పలకరించడం నేనయితే మనిళ్లలో ఇంతవరకూ చూడలేదు. ఎంతసేపూ ఎవరికెంత ఆస్తి పోతోందీ, ఎప్పుడెప్పుడు ఎవరి వెనకాల గోతులు తవ్వుదామా అనుకుంటూ చాడీలు చెప్పుకోడానికి అవకాశాల్ని వెతుక్కునే వారినే చూసాను''

అంతవరకూ సైలెంట్‌గా వున్న రామారావుగారు, ''నువ్వు చిన్నదానివి. ఫ్యామిలీ అన్నాక సపోర్టు సిస్టమ్ అనేదొకటుంటుంది''

కూర్చున్న ప్రతిమ సర్రున లేచింది.


''సపోర్టు. వై షుడ్ సంబడీ ఎల్స్ సపోర్ట్ మీ! కాంట్ ఐ సపోర్ట్ మైసెల్ఫ్? నన్నెందుకు చదివించారు? నా కాళ్ల మీద నేను నిలబడలేనా? బర్త్ సర్టిఫికెట్ లాగా, డెత్ సర్టిఫికెట్‌లాగా, పెళ్లి చేసుకోడానికి మాత్రమే ఈ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లు పనికొస్తాయా? నా లైఫ్ నేను లీడ్ చేసుకోడానికి ఎందుకూ పనికిరావా?''

''ప్రతిమా నువ్వెందుకు ఇంత ఆవేశపడుతున్నావో అర్థం కావడం లేదు'' భుజం మీద చేయి వేస్తున్న తల్లి చేతిని తీసేసింది ప్రతిమ.

''ఇందులో అర్థం కావడానికి ఏముందమ్మా? మనుషుల డిగ్నిటీ చూడాలి. పద్ధతులు చూడాలి. సంస్కారం చూడాలి. మనస్తత్వం చూడాలి. మాటతీరు చూడాలి''

## గజాలా ఆనందం

**"పడ్డామండీ ప్రేమలో మరి.." అంటూ కుర్రకారు చేత ప్రేమమంత్రం పఠింపచేసిన గజాలా ఇప్పుడు సురేష్ ప్రొడక్షన్స్ చిత్రంలో నటించే ఛాన్స్ కొట్టేసింది. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి డి.రామానాయుడు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కోటి సంగీతం సమకూరుస్తున్న ఈచిత్రంలో ఎవియస్, రాజా తదితరులు నటిస్తున్నారు. లక్ష్యం కోసం పోరాడే ఓ గిరిజన యువకుడి కథనే నేపథ్యంగా తీసుకుని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. పేరుపెట్టని ఈ చిత్రం షూటింగ్ గోవాలోని సుందర ప్రదేశాల్లో జరుగుతోంది. భారీ షెడ్యూల్‌తో ఈ చిత్రాన్ని పూర్తిచేసి మేలో విడుదలచేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.**



''అన్నీ సవ్యంగా వున్న కుటుంబం కావాలనుకోడం తప్పా?''

''వాట్? నాన్న కొలీగ్స్, పక్కింటి వాళ్లు, కనిపించిన వాళ్లు, ఇంటికొచ్చిన వాళ్లు, ఆఖరికి ముక్కూమొహం తెలియని వాళ్లకి కూడా మా అమ్మాయికేదైనా సంబంధం చూడండి అంటూ చెప్పుకుపోతున్నారు. ఇక మిగిలింది, ఇంట్లో పనిమనిషి, పాలవాడు, పేపరువాడు. వీళ్లందరూ సవ్యమైన సంబంధం తెస్తారనా మీ నమ్మకం. మీరు సేకరించిన సంబంధాల జాబితాల్లో ఇది కూడా ఒకటి అని ఎందుకనుకోడం లేదు? ఆ ఇంట్లో ప్రతీదీ సవ్యంగా వుందనిపించే ఆ అడ్రస్ ఇచ్చాను.

నిజానికి ఆలోచనలు సవ్యంగా లేని ఇంట్లో నేనున్నానని నాకిప్పుడే తెలిసింది.

ఎప్పుడెప్పుడు కోడలు వస్తుందా, నెత్తిన పెట్టుకుందాం అని చూసే వాళ్లకీ, ఎప్పుడెప్పుడు పెళ్లి చేసి కూతుర్ని తరిమేద్దామా అని చూసే మీకూ వ్యత్యాసం కూడా కనిపిస్తోంది'' ఉక్రోషం ఊపేస్తోంది ప్రతిమని.

''నువ్వు చిన్నదానివి నీకేం తెలియదు. అయినా చూస్తూ చూస్తూ మగదిక్కు లేని ఇంట్లో కూతుర్ని ఇవ్వలేం కదా''

మగదిక్కు అన్నమాట వినగానే రక్తం పొంగుకొచ్చింది ప్రతిమకి. ఆ అబ్బాయికి తండ్రిలేడు అన్నది వాళ్ల అభ్యంతరానికి మెయిన్ కారణం అని తెలిసిపోయింది.

ఆవేశంగా తల్లి దగ్గరకి వచ్చి- ''మగదిక్కు అంటే ఏమిటో చెబుతావా అమ్మా! మగాడికి కిరీటం పెట్టి ఆడాళ్లు చాతగాని వాళ్లయిపోడాన్ని గర్వంగా చాటిచెబుతున్నావా? మీసాలున్న మగాళ్లని చూసుకుని, మగదిక్కు వుంది కదా అన్న భ్రమలో, దిక్కూ మొక్కూ లేకుండా ఎన్ని కుటుంబాలుంటాయో తెలుసా? భర్తలున్న వాళ్లు గొప్పవాళ్లూ కాదూ, భర్తలు లేని వాళ్లు పనికిరాని వాళ్లూ కాదు.

తన కాళ్లమీద తను నిలబడే రజని వాళ్లమ్మగారి ముందు భర్తమీద ఆధారపడి బతికే వాళ్లు గొప్పవాళ్లంటావా? అయినా ఇవాళున్న మగదిక్కు రేపుంటుందో లేదో గ్యారంటీ ఇవ్వగలరా ఎవరైనా?'' ఎర్రబడిన కళ్లతో కోపంగా అన్న ప్రతిమ అడిగిన ప్రశ్నకి పిడుగు పడినంత పనయింది.

ఆ ఇంట్లో, ఓ నాలుగు రోజుల పాటూ ఎవరూ ఎవరితోనూ మాట్లాడుకోలేదు. ఎవరు ఏం తిన్నారో వారికే తెలియదు. అందరూ అలా వుండడం ఎవరికీ నచ్చలేదు కూడా!

ఆరోజు మాత్రం ''టిఫిన్ చేసి వెళ్లు'' అంటూ స్వయంగా తల్లి టిఫిన్ ప్లేటు అందివ్వడంతో డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చుని మెల్లిగా తినడం మొదలెట్టింది.

ప్రతిమ వదిన వచ్చి మంచి నీళ్లు పెట్టింది. భర్తకి, మామగారికి కూడా టిఫిన్ ప్లేట్లు పెట్టింది.

ముభావంగా తింటున్న కూతురితో- ''ఆ అబ్బాయంటే ఇష్టమని చెప్పేస్తే పోయేదానికి నోటికి ఎంతొస్తే అంత మాటలనేయాలా?''

ఉడుక్కుంటూ అన్న తల్లి మాటలకి ఆశ్చర్యం కంటే ఎక్కువ నవ్వు వచ్చింది ప్రతిమకి. అదే టైముకి టిఫిన్ కోసం అక్కడికి వచ్చిన అందరినీ ఉద్దేశిస్తూ-

''బావుంది. చాలా బావుంది. నాకు తెలుసు మీ బుర్రలు అంతవరకే ఆలోచిస్తాయని. ఫర్ యువర్ కైండ్ ఇన్ఫర్మేషన్ మా ఫ్రెండ్ రజని ఇంటికి నేను వెళ్లింది రెండు మూడుసార్లే. వాళ్లన్నయ్య ఆనంద్‌ని కలిసింది ఒకే ఒక్కసారి. మనుషుల గురించీ, ఒక కుటుంబం గురించీ ఒకే మీటింగ్‌లో తెలుసుకునే మెచ్యూరిటీ మీకు లేదు. నాకుంది. అందుకే మనకి డిఫరెన్స్ వచ్చాయి. మీ వాదన సిల్లీగా అనిపించి ఆర్గ్యూ చేసాను.


అలా చేసినందుకు మీరు హర్ట్ అయితే వెరీ సారీ'' బ్యాగ్ తీసుకుని బయటికి వెళ్లబోతూ వెనక్కి తిరిగి-

''ఇదేదో పెద్ద ప్రేమ వ్యవహారం అనుకుని ఏవేవో వూహించేసుకోకండి. కొన్నాళ్లు ఈ పెళ్లీ గిల్లీ గోల ఆపేస్తే ఐ విల్ బి హ్యాపీ''

ప్రతిమ మాటలకి నోరెళ్లబెట్టారు మిగిలిన నలుగురూ!

★ ★ ★

''వదినా, ఏమిటిదీ! నువ్వయినా నచ్చచెప్పచ్చు కదా వాళ్లకి. మళ్లీ పెళ్లిచూపులేమిటి?''




''అయ్యబాబోయ్! అలా మాట్లాడావంటే ఆ వచ్చేవాళ్లు పారిపోతారు. ఇదిగో ఈ చున్నీ బావుంది ఈ డ్రెస్ మీదికి.''

విసుక్కుంటూ ఆమె చేతిలోంచి చున్నీ తీసుకుని వేసుకుంది ప్రతిమ.

''అరె! కాస్త ప్లెజెంట్‌గా వుండు. నిజం చెప్పనా, పెళ్లిచూపులకి ఎవరయినా వస్తున్నారంటే వాళ్లకి నేను నచ్చుతానా లేదా అన్న టెన్షన్‌ని కప్పిపుచ్చుకోడానికి మొండిగా బిహేవ్ చేస్తావు''

''అచ్చా ఇప్పుడు నీ తెలివిని చూపించుకుంటున్నావా?''

బయట కారాగిన చప్పుడు. హాల్లో కబుర్లు వినబడుతున్నాయి.

గుమ్మంలోకి వచ్చిన ప్రతిమ షాకయింది.

రజనీ!

అందరినీ మెస్మరైజ్ చేసే లెవెల్లో ఆనంద్!

ఆప్యాయంగా చూస్తూ లీలగారు.

ముందు నిమిషందాకా జీవితంలో వున్న విసుగూ విరక్తిలాంటి భావాలు పిలిచినా రానంత దూరంగా పారిపోయాయి.

ప్లెజెంట్ ఫీలింగ్‌తో కూడిన అయోమయంతో తను కూడా ఆనందంగా ఆ వాతావరణంలో కలిసిపోయింది ప్రతిమ.

''అన్నట్టు ప్రతిమా, నువ్వు మా ముగ్గురికీ, ముఖ్యంగా మా అన్నయ్యకి బాగా నచ్చావు. మరి నీకు మా ఆనంద్ నచ్చాడో లేదో చెబితే, నీ జవాబుని బట్టి నేను నీకు మస్కా కొట్టడం మొదలెట్టాలి'' రజని మాటలకి అందరూ నవ్వారు.

''ఆనంద్! ప్రతిమని కార్‌లో రైడ్‌కి తీసుకెళ్ల కూడదూ!

మీరిద్దరూ మాట్లాడుకునేవేవైనా వుంటే, క్లారిఫికేషన్లు వుంటే... ఐ బిలీవ్ ఇన్ ఇట్. మీరేమంటారు?'' రామారావుగారి వైపు తిరిగి అన్నారు లీలగారు.

''ఓ ష్యూర్!'' అందరూ ఒకే అనేశారు.

సంతోషంగా వున్న తనవాళ్లని చూస్తే నవ్వు వచ్చింది ప్రతిమకి.

పర్మిషన్ నేను కూడా ఇచ్చాను అన్నట్టుగా సైగ చేసింది రజని.

ప్రతిమ వైపు కొంటెగా చూసింది వదిన.

ప్రతిమా ఆనంద్ పక్క పక్కనే నడుచుకుంటూ వెళుతోంటే చూడముచ్చటైన జంట అని అనుకోకుండా వుండలేకపోయారు మిగతావారు.